


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**ఆదివారం** మే 12 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువువైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి:పంచమి తె4.26 వరకువారం:ఆదివారం(భానువాసరే )నక్షత్రం:ఆర్ద్ర మ12.52 వరకుయోగం:ధృతి ఉ11.01 వరకు కరణం:బవ సా4.42 వరకుతదుపరి బాలువ తె4.26 వరకువర్జ్యం:రా1.18 - 2 58దుర్ముహూర్తము:సా4.36 - 5.27అమృతకాలం:లేదురాహుకాలం:సా4.30 - 6.00 యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 215 వైఎస్ఆర్/కడప ఆదివారం 12 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 215 YSR/KADAPA Sunday, 12 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# పాక్ బాంబులను కొనేవారే లేరు.. :

## అయ్యర్ వ్యాఖ్యలపై మోదీ సెటైర్

భువనేశ్వర్: మే 11. (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, దాన్ని మనం గౌరవించాలని ఆయన అన్నారు.దీన్ని భాజపా నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ (%ూవీ వీశీఱ%) స్పందిస్తూ కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%)పై విరుచుకుపడ్డారు. ఆ పార్టీ సొంత ప్రజలనే భయపెట్టాలని చూస్తోందని మండిపడ్డారు.ఒడిశాలోని కందమల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. "పాకిస్థాన్ వద్ద అణుబాంబు ఉందని ఆ పార్టీ (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) నేతలు అంటున్నారు. మరి ఆ దేశ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో తెలుసా? దాన్నుంచి ఎలా బయటపడాలో కూడా వారికి తెలియదు. వారి బాంబులను ఎవరైనా కొంటారేమోనని ఎదురుచూస్తున్నారు. కానీ వాటి నాణ్యత ప్రపంచమంతా తెలుసు కాబట్టి ఎవరూ కొనడానికి ఇష్టపడట్లేదు" అని దాయాదిని మోదీ ఎద్దేవా చేశారు. అలాంటి దేశం పేరు చెప్పి సొంత ప్రజలనే భయపెట్టాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు.అనంతరం కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. "తరచూ ఉగ్రదాడులు జరిగిన రోజులను ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రతిఘటించకుండా ఉగ్రవాదానికి పాల్పడిన వ్యక్తులతో కలిసి చర్చలు జరిపారు. ఓటు బ్యాంకును కోల్పోతామన్న భయంతోనే 26/11 దాడుల తర్వాత ఉగ్రవాదంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారి బలహీన ఆలోచనల వల్ల జమ్మూకశ్మీర్ కొన్ని దశాబ్దాల పాటు ఇబ్బందులకు గురైంది" అని ప్రధాని



మండిపడ్డారు.సరిగ్గా 26 ఏళ్ల క్రితం ఇదే రోజు మాజీ ప్రధాని వాజ్‌పేయీ హయాంలో పోఖ్రాన్ పరీక్షను దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నాటి ప్రయోగంతో భారత సామర్థ్యం ప్రపంచానికి అర్థమైందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా గెల్చుకోలేదని మోదీ అన్నారు. విజయం కాదు కదా.. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కదని విమర్శించారు.

# కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే:

## అమిత్‌షా



వికారాబాద్: మే 11. (తరణం బ్యూరో)సర్జికల్ స్ట్రైక్స్ గురించి సీఎం రేవంత్‌రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్నారు.వికారాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా పాక్‌లో ఉగ్రవాదులను ఏరిపారేసినట్లు తెలిపారు. భాజపా ఉన్నంతవరకు పీవోకే పాక్ వశం కాదని చెప్పారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనన్నారు. ఉగ్రవాదులను కాంగ్రెస్ పార్టీ కాపాడుతూ వచ్చిందని అమిత్‌షా ఆరోపించారు."దేశంలో ఉగ్రవాదాన్ని పారద్రోలడానికి మోదీ కృషి చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో రామ మందిరం నిర్మించారు. అయోధ్యలో రామ మందిరం అంశాన్ని 70 ఏళ్లుగా కాంగ్రెస్ నాన్చుతూ వచ్చింది. ఆలయ ప్రాణ ప్రతిష్ఠలో కూడా ఆ పార్టీ నేతలు పాల్గొనలేదు. తెలంగాణ అభివృద్ధికి హస్తం పార్టీ ఏనాడూ కృషి చేయలేదు. ఆ పార్టీతో పాటు మజ్లిస్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టే శక్తి కేవలం భాజపాకే ఉంది" అని అమిత్‌షా అన్నారు.

# అదనపు బస్సులు ఏర్పాటు చేయండి..

## ఆర్టీసీ ఎండీకీ చంద్రబాబు లేఖ

అమరావతి, మే 11 (తరణం బ్యూరో): మే 13న ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో ఏపీకి తరలివస్తున్నారు. ప్రయాణికుల రద్దీతో బస్టాండ్‌లు కిక్కిరిసిపోయాయి.అయితే సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు (స్పందించారు. మే 13వ తేదీన పోలింగ్‌కు 2024) వచ్చే వారి కోసం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీకి చంద్రబాబు లేఖ రాశారు. ఆర్టీసీ బస్సులు పెంచడం ద్వారా ప్రయాణ సౌకర్యంతో ఓటింగ్ శాతం పెరుగుతుందని టీడీపీ చీఫ్ అభిప్రాయపడ్డారు.లేఖలోని అంశాలు ఇవే..13వ తేదీన ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ఉన్న ఏపీ ఓటర్లు ఓటు వేసేందుకు సొంత ప్రాంతాలకు వస్తారు.ఇప్పటికే హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల నుండి ఓటు వేసేందుకు ఏపీలోని తమ ఊళ్లకు ప్రజలు ప్రయాణమవుతున్నారు.ఇలాంటి సమయంలో సొంత ప్రాంతానికి వెళ్లడానికి ఆర్టీసీ సౌకర్యం ఎంతగానో

ఉపయోగపడుతుంది.ప్పటికే హైదరాబాద్, విజయవాడ బస్టాండ్ లలో ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది.అవసరమైనన్ని బస్సులు అందుబాటులో లేక



సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు బస్ స్టేషన్లలో నిరీక్షిస్తున్నారు.ఈ రెండు మూడు రోజులు అదనపు బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణ సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చేయాలి.రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం వల్ల ఓటింగ్ శాతం పెరగడానికి అవకాశం ఉంటుంది.

# రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే:

## చంద్రబాబు



నంద్యాల: మే 11. (తరణం బ్యూరో)ఉద్యోగాలు కావాలంటే కూటమిని గెలిపించాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. నంద్యాలలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. "అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే చేస్తాం.ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. పింఛన్ తీసుకొచ్చిందే తెదేపా. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలు చేశాం. దీన్ని రూ.4 వేలకు పెంచి ఏప్రిల్ నుంచే ఇస్తాం.దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ అందజేస్తాం. మన భూమి పాసు పుస్తకంపై జగన్ ఫొటో ఎందుకు? దానిపై రాజముద్ర ఉ ండాలి.. సైకో ఫొటో కాదు.ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ అనే వ్యక్తిని జగన్ పెడుతున్నారు. మనకు ఏ సమస్య ఉన్నా ఆ అధికారి వద్దకే వెళ్లాలి. మీ భూమి మీరు అమ్ముకోవడానికి వీల్లేకుండా చేస్తున్నారు. మీ భూమి పోతే నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. వైకాపా ప్రభుత్వం ఇంటి వద్ద పింఛన్ ఇవ్వకుండా శవ రాజకీయాలు చేస్తోంది" అని చంద్రబాబు విమర్శించారు.

# మంగళగిరి ప్రజలకు లోకేష్ బహిరంగ లేఖ



అమరావతి, మే 11 . (తరణం బ్యూరో): మంగళగిరి ప్రజలకు టీడీపీ నేత నారా లోకేష్ బహిరంగ లేఖ రాశారు. "పేదరికం లేని మంగళగిరి నా కల" అంటూ యువనేత అందులో పేర్కొన్నారు.శతాబ్దాల చరిత్ర కలిగిన మంగళగిరి రాజకీయ చైతన్యానికి పుట్టినిల్లన్నారు. కృష్ణమ్మ పరవళ్లు, ప్రకృతిసోయగాల నడుమ నిత్యనూతనంగా విరాజిల్లే సుందరమైన ప్రాంతం మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గమన్నారు. మంగళగిరి ప్రజల ప్రేమ, అభిమానం తనను కట్టిపడేశాయన్నారు. ఓడిపోయిన మంగళగిరి ప్రజల హృదయాలను గెలవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వారి ప్రోత్సాహంతోనే పాదయాత్ర చేశా..ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానని అన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించక ముందే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్ర చేశామన్నారు. ప్రతి గడప తొక్కానని.. నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకున్నానని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా దాదాపు ఏడాది పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్నా తన మనసంతా మంగళగిరిలోనే అని చెప్పుకొచ్చారు. కుటుంబసభ్యుల్లా ఇక్కడి ప్రజలు తరచూ తనను కలుస్తూ తనపై చూపిన ఆప్యాయత మాటల్లో చెప్పలేనని ఆయన అన్నారు. వారందించిన ప్రోత్సాహంతోనే రాష్ట్రవ్యాప్తంగా 3132 కిలోమీటర్ల పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయగలిగానని టీడీపీ నేత తెలిపారు.

# హిందూ, ముస్లింలు కొట్టుకుని చావాలని బీజేపీ చూస్తోంది.

## . రేవంత్ ఫైర్



సంగారెడ్డి జిల్లా, మే 11 (తరణం బ్యూరో): రాజ్యాంగాన్ని మార్చాలని ఈ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్‌చెరు చేరుకున్న సీఎం..కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. మతాల మధ్య మనుషుల మధ్య గొడవలు పెట్టాలని బీజేపీ చూస్తోందన్నారు. తెలంగాణకు ప్రధాని నరేంద్రమోదీ (%ూవీ వీశీఱ%) వచ్చినప్పుడు రాష్ట్రానికి ఏమైనా ఇస్తారేమో అని చూసామని... కానీ ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. హిందూ, ముస్లింలు కొట్టుకొని చావాలని.. తమకు ఓట్లు వేయాలని బీజేపీ (%దీజూ%) వాళ్ళు చూస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయని.. కానీ గొడవలు జరిగితే పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా అని ప్రశ్నించారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లను తీసివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మెదక్ నుంచి ఎంపీగా గెలిచి ఇందిరాగాంధీ దేశ ప్రధాని అయ్యారని.. ఈ ప్రాంతంను ఎంతో అభివృద్ధి చేసింది ఇందిరా గాంధీ అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణకు సంబంధించిన పనులు జరగాలంటే నీలం మధును గెలిపించాలని కోరారు. గత 25 సంవత్సరాలుగా బీఆర్ఎస్, బీజేపీ వాళ్ళు ఎంపీలుగా ఉన్నారని.. కానీ అభివృద్ధి చేయలేదన్నారు. మల్లన్నసాగర్‌లో భూముల కోసం పేదవారిని ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# మా పార్టీని అణచివేయాలని చూసినా..

## : కేజ్రీవాల్



దిల్లీ: మే 11. (తరణం బ్యూరో)మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మధ్యంతర బెయిల్ రావడంతో దిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే శనివారం ఆయన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఆమ్ ఆద్మీ కార్యాలయం వద్ద పార్టీ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన సీఎం.. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తమ పార్టీని సమూలంగా అణచివేయాలని వారు కోరుకున్నారని దుయ్యబట్టారు."మా పార్టీకి ఆ హనుమంతుడి ఆశీస్సులు ఉన్నాయి. అందుకే అద్భుతం జరిగి నేను మళ్లీ మీ మధ్యకు రాగలిగాను. ఆమ్ ఆద్మీ (%ూూూ%) చాలా చిన్న పార్టీ. కేవలం రెండు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. అలాంటి మమ్మల్ని అణచివేసేందుకు ప్రధాని మోదీ ఏ ప్రయత్నాన్నీ వదల్లేదు. నలుగురు నాయకుల్ని జైలుకు పంపించారు. ఒక పార్టీ నుంచి నలుగురు అగ్ర నేతలు జైలుకెళ్తే.. దాని మనుగడ కొనసాగగలదా? ఆప్‌ను మట్టికరిపించాలని ప్రధాని భావిస్తున్నారు. ఆప్ ఒక్కటే దేశానికి అద్భుతమైన భవిష్యత్తును అందించగలదని మోదీ కూడా నమ్ముతున్నారు. ఆమ్ ఆద్మీ ఒక పార్టీ కాదు. సిద్ధాంతం. మీరెంత అణగదొక్కితే మేం అంత పైకి లేస్తాం" అని కేజ్రీవాల్ అన్నారు.

12.05_Thur-Tharanam 1-8.qxd 5/11/2024 9:10 PM Page 2



# కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టబోతుంది

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట.మే.11 (తరణం ప్రతినిధి)కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టబోతుందని రాజంపేట, రైల్వే కోడూరు ఎన్నికల ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. శనివారం రాజంపేటలోని టి అగ్రహారంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా బిజెపి ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట, రైల్వే కోడూరు ఎన్నికల ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలు ఈ ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో విపరీతంగా అన్ని వర్గాలు ఇబ్బందులు పడ్డారన్నారు. కాబట్టి ప్రజలందరికి కూడా వారి తీర్పు ఇవ్వడానికి సమయం ఆసన్నమైనదని రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుకు, సుగువాసి బాల సుబ్రహ్మణ్యం కు సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుణవర్మ, బిజెపి నాయకులు పి. నాగేశ్వరరావు, పి. కృష్ణ ,చంద్ర రాజు, కళ్యాణ్ ,నరేంద్ర, రమణ ,తోట నగేష్, పంతుల లోకేష్ తెలుగుదేశం నాయకులు కిషోర్, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే వైయస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యం...

## రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి మే 11 తరణం విలేఖరిలక్కిరెడ్డిపల్లి టౌన్ లో ఇంటింటి ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి , అన్నమయ్య జిల్లా ఎంపీపీ ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ పేద ప్రజలఅభ్యున్నతేలక్ష్యంగావైఎస్ఆర్సిపి ప్రభుత్వం పనిచేస్తోందని , రాయచోటి మరింత అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగాలంటే రాయచోటి ఎమ్మెల్యే గా గడికోట శ్రీకాంత్ రెడ్డిని రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కుమార్ రెడ్డి, జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి లు పేర్కొన్నారు. శు క్రవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లి టౌన్,గుడ్లవారిపల్లె లలో ,సర్పంచ్వెంకటనారాయణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ అహల్యా చేంద్రాయుడు, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాజహాన్, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి , ఉప సర్పంచ్ రాజారెడ్డి, బిసి నాయకుడు విజయభాస్కర్, మైనార్టీ నాయకులు గోరా,సాహెబ్, సాదుల్లా, చాన్ బాషా ,బాబ్ జాన్, జాకీర్, షఫీరా,సాదుల్లా, రవి ఆచారి ,ఖాజా, బస్సయ్యా, సెల్వరాజ్,ప్రేమ్ ,రవి,గంగిరెడ్డి ,లక్ష్మిరెడ్డీ, సభాపతి నాయుడు, గోపాల్ లతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సందర్భంగావారుమాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలిపించుకుంటేనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ లు ఎర్రం రెడ్డి, రామచంద్రారెడ్డి, డీసీసీబి మాజీ డైరెక్టర్ పోల్రెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, సిద్దాక నాగిరెడ్డి, గద్దం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీసభ్యులులక్ష్మీనారాయణ, మాజీ ఎంపిటిసి రాజేంద్రనాథ్ రెడ్డి, శివారెడ్డి,రాజశేఖర్ రెడ్డి, పచ్చిపాలధర్మారెడ్డి,ఇస్మాయిల్,ఇర్ఫాన్,నవాజ్,మన్సూర్, నాసిర్, మహమ్మద్ ఆలీ, జెజా, అలి, రిజవాన్,రాఘవ,దిలీప్ రాజు, నబీ, ఇంతియాజ్, మునిర్, తన్వీర్, ముజాహిద్, మాలిక్, మాస్,యిర్షద్,రవి,శ్రీనివాసులు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో టిడిపి హయంలో అభివృద్ధి ఏమీ జరగలేదు

## వెంకటగిరి అభ్యర్థి రాంకుమార్ రెడ్డి



నెల్లూరు మే 11(తరణం బ్యూరో )గత టిడిపి హయాంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, సీఎం జగన్మోహన్ రెడ్డి తన మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలన్నింటినీ అమలు చేశారని వైకాపా వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. వైకాపా అద్వర్యంలో సైదాపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. సైదాపురంలో వైకాపా మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ అద్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి హాజరైన వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సైదాపురం, హరిజనవాడ, అరుంధతీయ వాడ తదితర ప్రాంతాల్లో ఆయన రోడ్ షో నిర్వహించారు. అడుగడుగునా నేదురుమల్లికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత టిడిపి హయాంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను ప్రజలకు నెరవేర్చలేదని తెలిపారు. గత ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు. తన తండ్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, తల్లి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మలు నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. వారి అడుగు జాడల్లోనే నడిచి అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.మే 13న జరిగే ఎన్నికలో తనతోపాటు ఎంపి అద్వరి గురుమూర్తి ని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బండి వెంకటేశ్వర్లు రెడ్డి, సర్పంచి శారద, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, ఉప సర్పంచి శివ, నాయకులు రాఘవ రెడ్డి, విజయ బాస్కర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మస్తాన్ నాయుడు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం నియోజకవర్గంలోని క్రిటికల్ గ్రామాలను సందర్శన

## ప్రజలు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించు కోవాలని సూచన జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్



కమలాపురం మే 11 (తరణం క్రైమ్ రిపోర్టర్) కరణం క్రైండ్ ర ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా ఎస్పీ కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం వల్లూరు పరిధిలో క్రిటికల్ గ్రామాలుగా గుర్తించిన మాచిరెడ్డి పల్లి, దేవరాజు పల్లి, కంచన గారి పల్లి, కోగటం, ఊరుటూరు గ్రామాలను సందర్శించి పరిశీలించారు. గ్రామస్తులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపు లు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట వల్లూరు ఎస్.ఐ వెంకటరమణ, కమలాపురం ఎస్.ఐ హృషికేశవ రెడ్డి, వి.ఎన్ పల్లి ఎస్.ఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి సార్వత్రిక ఎన్నికలు ప్రక్రియను సూక్ష్మంగా పరిశీలించాలి...

## కలెక్టర్ హరి నారాయణన్






నెల్లూరు మే 10(తరణం బ్యూరో)జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియనుసూక్ష్మంగా పరిశీలించడానికి అధికార బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ అన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియను పరిశీలించడానికి నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..కమాండ్ కంట్రోల్ రూమ్ లోఅధికారులు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ పూర్తి అయ్యేంతవరకు పరిశీలించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క నియోజకవర్గానికి నలుగురు అధికారుల తో టీమ్ లను నియమించడం జరిగిందన్నారు. కమాండ్ కంట్రోల్ నుండి నియోజక వర్గాలకు ఎన్నికల సామాగ్రి బయలుదేరి సమయం నుండి ఓటింగ్ పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు పనిచేస్తు న్నాయా లేదా అనే విషయాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల లోపల భాగంలో బయట ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించాలన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే సిబ్బంది సక్రమంగా వెళ్లారా లేదా అనే విషయాలను పరిశీలించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమాన్ని కూడా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు మార్చవలసిన పరిస్థితి వస్తే వెంటనే సంబంధిత నోడల్ ఆఫీసులకు తెలియ జేయాలన్నారు. ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు మరమ్మతులకు గురైతే బెల్ ఇంజనీర్ల సహకారాన్ని తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన బస్సుల సమాచారం పరిశీలించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి రెండు బస్సులను సెక్టార్ ఆఫీసర్లకు రెండు వాహనాలు రిజర్వు లో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో 12వ తేదీ ఉదయానికి వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, నోడల్ ఆఫీసర్లు టి.బాపిరెడ్డి, ఎస్. రాజు, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల నియోజకవర్గంలోని క్రిటికల్ గ్రామాలను సందర్శన

## జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప మే 11 (తరణం క్రైమ్ రిపోర్టర్) ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా ఎస్పీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో క్రిటికల్ గ్రామాలుగా గుర్తించిన అలవలపాడు(వేంపల్లి), వీరన్నగట్టు పల్లి (ఆర్కే వ్యాలీ) కుమార కాల్వ, గండి కొవ్వూరు(చక్రాయపేట), నల్ల చెరువు పల్లి(వేముల) గ్రామాలను సందర్శించి పరిశీలించారు. గ్రామస్తులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని, ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపు లు ఎవరైనా చేసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఆర్కే వ్యాలీ సి.ఐ గోవింద రెడ్డి, ఎస్.ఐ రంగారావు, వేంపల్లి ఎస్.ఐ ప్రవీణ్ కుమార్, చక్రాయపేట ఎస్.ఐ వినోద్ కుమార్, వేముల ఎస్.ఐ ధనుంజయుడు, సిబ్బంది ఉన్నారు.

# వైఎస్ఆర్సిపి విజయానికి వాల్మీకి యువత సంపూర్ణ మద్దతు.

## ఎంపీ, ఎమ్మెల్యే ల గెలుపు లో వాల్మీకులు భాగం కావాలని పిలుపు.




మదనపల్లి మే 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వైఎస్ఆర్సిపి విజయానికి వాల్మీకి యువత సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని రాష్ట్ర అధ్యక్షులు పూల హరి, నాయకులు పాలెం జయ చంద్రా, పురుషోత్తం, పొదల ప్రదీప్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ఆర్ చొరవ తోనే ఫీజు రియంబర్స్మెంట్ వల్ల యువత చదువు కొని ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్థిర పడ్డారని పేర్కొన్నారు. గడిచిన 50 ఏళ్ళ గా వాల్మీకుల ఎస్ టి సాధన కోసం పోరాడుతున్న కాంగ్రెస్ మరియు టిడిపి లు అన్యాయం చేశాయిని ఆరోపించారు. వాల్మీకుల మూల శత్రువు కాంగ్రెస్ పార్టీ అన్నారు. అలాగే చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి లు వాల్మీకుల ఎస్టి జాబితా లో చేర్చడం లో అన్యాయం చేశారని స్పష్టం చేశారు. వాల్మీకుల ఓట్లు కోసమే తప్పు తమ అభివృద్ధి కి చేసిందేమి లేదన్నారు. వైసీపీ మాత్రమే వాల్మీకుల రాజకీయంగా అభివృద్ధి సాధించేలా అవకాశాలు కల్పించిందన్నారు. జగన్ ఏక సభ్య కమీషనర్ వేసి నివేదిక ను అసెంబ్లీ అమోధించి పార్లమెంట్ కు పంపారన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యే, ఎమ్మెల్సి, మంత్రులు గా అవకాశాలు కల్పించారని చెప్పారు. అంతే కాకుండా ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చొరవ తోనే మదనపల్లి లో వాల్మీకుల కు కమ్యూనిటీ హాల్ కు స్థలం మంజూరు, 50 లక్షలు నిదులు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతూ సోమవారం జరిగే ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గా నిస్సార్ అహమ్మద్ ల ను గెలిపిస్తామని ప్రకటించారు.

# ఎన్ఆర్ఐ కొణిదల లోకేష్ కు ఘనంగా సన్మానం.

## టిడిపి నాయకులు కట్ట దొరస్వామినాయుడు జన్మదిన వేడుకలు.

## టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్.

మదనపల్లి మే 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అమెరికా లో స్థిరపడి మదనపల్లి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎన్ఆర్ఐ కొణిదల లోకేష్ ను టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్ ఘనంగా సన్మానించారు. అలాగే టిడిపి నాయకులు కట్ట దొరస్వామినాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయం లో అర్జె వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎన్ఆర్ఐ కొణిదల లోకేష్, కట్ట దొరస్వామినాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని దుశ్యాలువ, పూల మాల, పుష్ప గుచ్చాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా అర్జె వెంకటేష్ మాట్లాడుతు ఎన్ఆర్ఐ కొణిదెల లోకేష్ మదనపల్లె లో తెలుగు దేశం పార్టీ కి అందిస్తున్న సేవలకు అభినందిస్తూ సన్మానం చేయడం జరిగిందన్నారు. కొణిదల లోకేష్ అమెరికాలోని డల్లాస్ నగరంలో పెద్ద ఎత్తున తెలుగువారికి విద్య ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సేవ చేస్తున్నారన్నారు. అదే సందర్భంలో పుట్టిన ఊరుని మర్చిపోకుండా ఇక్కడ సేవా కార్యక్రమాలు చేపట్టారని గతంలో ఇక్కడ అనేక రక్తదాన శిబిరాలు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించారని ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. భగ వంతుడు ఆయన కు





ఆయురారోగ్యాలు, నిండు నూరేళ్ల జీవితం ప్రసాదించాలని ఆకాంక్షించారు. కట్ట దొరస్వామినాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వేడుకొన్నారు. తెలుగు దేశం పార్టీ అభివృద్ధి కి భవిష్యత్తు లోను ఇద్దరి సహాయ సహకారాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ బాషా, పఠాన్ ఖాదర్ ఖాన్, నాయకులు మల్లికార్జున, రాజన్న, రఫీ, చలపతి, మైనార్టీ గండికోట గణేష్, ఈశ్వరి, లక్ష్మీదేవి, రెడ్డప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డిఏ కూటమి అభ్యర్థులు విజయం కోసం అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు.

## 1011 కొబ్బరి కాయలు కొట్టి బిసిహెచ్పిఎస్ నాయకులు.

మదనపల్లి మే 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఎన్డిఏ కూటమి అభ్యర్థులు విజయం కోసం పీలేరు నందు అమ్మవారి ఆలయం లో ఎపి బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ యాదవ్ అధ్యక్షతన గంగమ్మ ఆలయం లో వెయ్యి పదకొండు కొబ్బరి కాయలు కొట్టి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ రెడ్డి రెడ్డి కి అమ్మ చల్లని ఆశిస్సులు వుండాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డిఏ కూటమి గెలుపొందాలని వేడుకొన్నారు. శనివారం అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి నల్లారి కుటుంబ సభ్యులు ముఖ్య అతిధులుగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ సోమవారం జరగబోవు ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం,యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రైతులకు మద్దతు ధరలు కావాలంటే దేశం లో నరేంద్ర మోదీ, రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు,రాజంపేట పార్లమెంట్ లో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, పీలేరు శాసన సభ కి కిషోర్ కుమార్ రెడ్డి లు విజయం సాదించాలని ఆకాంక్షించారు. ఎన్డిఏ కూటమి విజయానికి బిసి హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని చెప్పారు.విజ్ఞులైన ఓటర్లు కమలం మరియు సైకిల్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్డిఏ అధికారం లోకి వస్తే అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలను బయపెడుతున్న ల్యాండ్ టైటిల్





యాక్ట్ ను చంద్రబాబు అధికారం లోకి వస్తే రద్దు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎపి బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామలింగయ్య, లక్ష్మన్న, వెంకటేష్ యాదవ్, లక్ష్మి పతి, ఆర్ కె రామ కృష్ణ, నాగేంద్ర ప్రసాద్, సహదేవ మరియు కూటమి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్లకు సహాయం అందించేందుకు ఓటరు అసిస్టెంట్ బూత్‌ల ఏర్పాటు

## మే 13న పోలింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

## నెల్లూరు రూరల్, సిటీలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నెల్లూరు మే 11(తరణం బ్యూరో2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న జిల్లావ్యాప్తంగా జరగనున్న పోలింగ్ జరుగుతున్న సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు అసిస్టెంట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు సిటీ, రూరల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. తొలుత నెల్లూరు నగరంలోని డికెడబ్ల్యూ కళాశాలలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించి, పోలింగ్ విధులకు హాజరయ్యే పోలింగ్ అధికారులు, సిబ్బందికి అందజేయనున్న ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్ మొదల్కైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌ను అందించాలని సూచించారు. అనంతరం మాగుంట లేఅవుట్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్, మూలాపేటలోని వేద సంస్కృత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మౌలికవసతులను పరిశీలించి, సిబ్బందికి పలు



సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ..ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటర్లకు సహాయం చేసేందుకు ఓటరు అసిస్టెంట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామని, మే 13న ప్రజలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు సంపత్‌కుమార్, సుబ్బారెడ్డి, బిఎల్‌వోలు తదితరులున్నారు.

# సుగవాసికి ముస్లిం మత పెద్దలు మద్దతు

రాజంపేట.మే.11 (తరణం ప్రతినిధి)చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు గండికోట గుల్జార్ భాష తెలిపారు. ఆయన రాజంపేట పట్టణంలోని ముస్లిం మత పెద్దలను ఒక తాటి పైకి తీసుకొచ్చి రాజంపేట కూటమి అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులైన సుగవాసి బాలసుబ్రమణ్యం, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గుల్జార్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 50 లక్షల మంది ముస్లింలు చంద్రబాబు నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. ముస్లింల కోసం 50 ఏళ్లకే పించను, మసీదుల మరమ్మతులకు నిధులు, ఇమాములకు జీతాలు పెంచుతామని చెప్పడం హర్షనీయమన్నారు. తెదేపా ఎన్డీఏలో చేరినప్పటి నుంచి చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో ఆయనతో కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చినట్లు చెప్పారు. చచ్చిన బతికిన తామంతా చంద్రబాబు తోనే ఉంటామని తెలిపారు.



# సైకిల్ గుర్తుకే మన ఓటు

## నది కైరవాడి తెలుగుదేశం పార్టీ నాయకులు వీరారెడ్డి



కర్నూల్ మే 11 తరణం బ్యూరో నందవరం మండలం నది కైరవడి గ్రామం లో నాయకులు వీరారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ అభ్యర్థి బీవీ జగనేశ్వర రెడ్డికి కేటాయించిన సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని నది కైరవ గ్రామంలో ఈవీఎంతో రెండవ బటన్ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెదేపాలో 50 కుటుంబాలు చేరిక.



కమలాపురం, మే 11 (తరణం విలేఖరి)తెలుగుదేశం పార్టీరాష్ట్ర ఉపాధ్య క్షుడు పుత్తా నరసింహ రెడ్డి స్వగృహానికి వచ్చి కమలాపురం మం, మునుకోనిపల్లి వల్లూరు మం,కోట్లూరు గ్రామస్తులు,పెండ్లిమర్రి మం పాతగిరియపల్లి, చెన్నూరు మం నుంచీ పలువూరితో మొత్తం 50 కుటుంబాలు తెదేపాలో చేరారు. వారందరినీ పసుపు కండువా కప్పి సాదరంగాఆహ్వానించారు.టీడీపీ అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని నినాదాలు చేసారు.

# గొంది వారి పల్లి లో టిడిపి ఇంటింటి ప్రచారం



రాజంపేట.మే.11 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలం మిట్టమీద పల్లె పంచాయతీ పరిధిలోని గొందివారిపల్లె గ్రామంలో శనివారం టిడిపి శ్రేణులు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఈ నెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసికి సైకిల్ గుర్తుపై, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం పుష్పం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం డమ్మీ ఓటింగ్ యంత్రాన్ని తీసుకొని ఓటు వేసే విధానంపై వారికి అవగాహన కల్పించారు. కూటమి అభ్యర్థులకే ఎందుకు ఓటు వేయాలని అంశంపై కూడా ఓటర్లకు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేశారు.

12.05_Thur-Tharanam 1-8.qxd 5/11/2024 9:10 PM Page 4



# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం.

### కమలాపురం
### ఆర్ఓ గణేష్ కుమార్



కమలాపురం, మే 11(తరణం విలేకరి) కమలాపురం ఆర్ఓ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో కమలాపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గణేష్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 251 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. అందులో 58 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని ఆయా కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లతోపాటు వెబ్ కాస్టింగ్, మిగతా పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీ జరుగుతుందని తెలిపారు. స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని 12వ తారీకున అన్ని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని ఆయా సెక్టోరియల్ ఆఫీసర్లకు అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 27 సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు సెక్టోరియల్ అధికారుల కేటాయించిన పోలింగ్ కేంద్రాల నిర్వహణ బాధ్యతను చూస్తారన్నారు. 13వ తేదీన ఉదయం నుండి ఏడు గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల్లో 6 గంటల లోపు పోలింగ్ క్యూ లైన్లో ఉన్నవారికి ఓటు హక్కు కల్పిస్తామన్నారు. ప్రజలు తమ విలువైన ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోరారు .డి.ఎస్.పి సుధాకర్‌లి మాట్లాడుతూ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు వికాసం కలిగిస్తే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు

# రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ను గెలిపించండి.

### రాహుల్ గాంధీ .





కమలాపురం, మే 11(తరణం విలేఖరి)దేశంలో నేడు భయంకర పరిస్థితిలో ఉన్నాయని రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్రలు పన్నుతున్నారని అటువంటి శక్తులను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు కడప బిల్టప్ సర్కిల్లో గల పు త్తా ఎస్టేట్లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ఎంతోమంది దేశభక్తులు కాంగ్రెస్ కార్యకర్తలు రక్తం చిందించి రాసుకున్న రాజ్యాంగాన్ని నేడు తమకు అనుకూలంగా మార్చుకోవడానికి బిజెపి ప్రయత్నం చేస్తున్నదని అటువంటి ప్రయత్నాలు అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉన్నదని అన్నారు కాంగ్రెస్ పార్టీకి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విధేయుడు,ఆయన ఆలోచన ఎప్పుడు దేశ సమగ్రతకు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేశాడని అటువంటి వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం దురదృష్టకరమని నేడు ఆయన ఆశయాలకు ప్రతిరూపంగా షర్మిలారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా కడప పార్లమెంటుకు పోటీ చేస్తున్నదని షర్మిల గెలుపు రాజశేఖర్ రెడ్డి గెలుపుతో సమానమని ప్రతి ఒక్కరూ షర్మిల గెలుపుకు సహకరించాలని కోరారు రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం విధ్వంసకాండ జరుపు తున్నదని మోడీకి తొత్తులుగా వ్యవహరిస్తూ అన్ని వర్గాలకు ద్రోహం చేస్తున్నదని ధ్వజం ఎత్తారు . అన్ని రకాల మాఫియా తో రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్నారు జగన్ కేసుల్లో రాజశేఖర్ రెడ్డి పేరు కాంగ్రెస్ పార్టీ చేర్చలేదని వాళ్ల స్వార్థం కోసం ప్రస్తుత అధికార నాయకులు చేర్చుకున్నారని పేర్కొన్నారు బిజెపి అంటే బాబు జగన్ పవన్ లని పేర్కొన్నారు ప్రభుత్వం ఏదైనా రిమోట్ కంట్రోల్ మోడీ చేతిలో ఉన్నదని ఎందుకంటే ఇక్కడి నాయకుల అవినీతి చిట్టా కేసులు ఆయన చేతిలో ఉన్నాయని అందుకే ఎవరు మోడీని వ్యతిరేకించలేకున్నారని కానీ రాజశేఖర్ రెడ్డి బిడ్డ తన చెల్లి షర్మిలారెడ్డి మోడీని ఢీకొడుతున్నదని ఇటువంటి వ్యక్తి పార్లమెంట్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి 10 సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఐదు లక్షల రూపాయలతో పేదలకు గృహాలను నిర్మిస్తామని కేజీ నుండిపీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని పేర్కొన్నారు అంతేకాక కులగనన చేపట్టి బీద వర్గ ప్రజలను లెక్కగట్టి ప్రతి ఇంటికి సంవత్సరానికి లక్ష రూపాయలు ఆ ఇంటి మహిళ అకౌంట్లో జమ చేస్తామని వీటితోడు వివిధ పథకాల ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తామని పేర్కొన్నారు బిజెపి హయాంలో అదాని అంబానీ లాంటి వ్యక్తులే ధనికులయ్యారని సామాన్య మానవులు కాలేకపోయారని పేర్కొన్నారు తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు తన జోడయాత్రకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర స్ఫూర్తిదాయకమని పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుస్తాయని ఆయన గతంలో తనకు చెప్పారని ఆస్ఫూర్తితోనే తాను దేశవ్యాప్తంగా పాదయాత్ర చేశానని ఎంతోమంది ప్రజల కష్టాలను కళ్ళారా చూశానని అటువంటి వ్యక్తుల జీవితాల్లో వెలుగు నింపడమే తన జీవిత ఆశయమని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలు చేస్తామని అదేవిధంగా కార్యకర్తలకు మరింత మెరుగైన జీతాలు ఇస్తామని పేర్కొన్నారు. సిబిఐ ఈడి లాంటి సంస్థల అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నాయకులను పార్టీలను మోడీ వేధిస్తున్నారని కానీ తన చెల్లి షర్మిల వాటికి వ్యతిరేకంగా పోరాడు పోరాడుతున్నదని పేర్కొన్నారు తన ప్రచారంలో దేశంలో ఎక్కే గాని ప్రజల నుండి వాగ్దానం తీసుకోలేదని అయితే కడప నగరంలో మీ నుండి వాగ్దానం అడుగుతున్నారని తన చెల్లి షర్మిలను పార్లమెంటుకు పంపవలసిన బాధ్యత మీదే అంటూ ప్రజలు మద్దతుగా గట్టిగా బలపరిచారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వారితోపాటు మీరు అన్ని అంశాల్లో పేద ప్రజలకు అండగా ఉంటామని వచ్చిన బస్సు ప్రయాణము ఉచితం,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్లు, సబ్సిడీ రుణాల తెలంగాణ కర్ణాటకలో మాదిరిగా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు షర్మిల లాంటి వ్యక్తి పార్లమెంటుకు అవసరమని భావించే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసి వేణుగోపాల్ ,కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లాంటి వాళ్లు పాల్గొన్నారు అంటేమీరే అర్థం చేసుకోవచ్చని అన్నారు . ప్రతి ఒక్కరు ఓటింగ్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీని బలపరచాలంటూ విజ్ఞప్తి చేశారు అంతకుముందు కడప కడప పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన షర్మిల రెడ్డి మాట్లాడుతూ తాను వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డనని ఎవరికి భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు కడప ఎన్నికను ప్రపంచ ప్రజలు గమనిస్తున్నారని కడప ప్రజలు న్యాయాన్ని అండగా నిలబడతారా లేక నేరానికి అండగా నిలబడతార అని ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు .తన బాబాయ్ వైఎస్ వివేకానందను దారుణంగా హత్య చేసిన వ్యక్తులకు మద్దతుగా ఉన్న అవినాష్ రెడ్డికి జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇవ్వడం బాధాకరమని న్యాయం కోసమే తాను విభేదించి పోరాడుతున్నానని అందుకే కడప పార్లమెంటుకు పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు తన తండ్రిని రిలయన్స్ కంపెనీ వాళ్ళు హత్య చేయించారని ఒకప్పుడు జగన్మోహన్ రెడ్డి చెప్పారని మరి అదే రిలయన్స్ వారికి పదవులు ఇస్తున్నారని ఏది నిజమో ఏది అబద్ధమో ప్రజలు గమనించాలని పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి ఊసరవెల్లి మాదిరిగా రంగులు మారుస్తూ ఎక్కడికక్కడ అబద్ధాల మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఒకప్పటి జగన్ కాదని నేడు అధికార దాహంతో ఉన్న జగన్ అని పేర్కొన్నారు ఎటువంటి ఎటువంటి పనులు చేయకుండా మద్యపాన నిషేధం అమలు చేయకుండా ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు రాజశేఖర్ రెడ్డి పేరును సిబిఐ చార్జిషీట్లో కాంగ్రెస్ పార్టీ చేర్చలేదని తన వ్యక్తులే కోర్టులో వెంబడి తిరిగి వైయస్ పేరు లిఖించారని ఎందుకంటే వైయస్ పేరు లేకపోతే జగన్ కేసుల నుండి బయట పడలేదని ఈ విధంగా చేర్చారని చేర్చిన వ్యక్తికి ఏజీ పదవి ఇచ్చారని ఆరోపించారు ముఖ్యంగా న్యాయం నేరం ఈ రెండింటి పట్ల ప్రజలు ఏదో ఒకదానికి మద్దతు పలకాలని న్యాయం వైపు షర్మిలారెడ్డి ఉందని నేరం వైపు అవినాష్ రెడ్డి ఉన్నారని ఎవరు కావాలో మీరే తేల్చుకోండి అని పిలుపునిచ్చారు తన జిల్లాలోనే ఉంటానని జిల్లా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తీరుస్తానని పార్లమెంటులో జిల్లా సమస్యలు ప్రస్తావిస్తానని పేర్కొన్నారు అంతకు మునుపు సిపిఐ కేంద్ర కమిటీ సభ్యులు నారాయణ మాట్లాడుతూ మన పాస్ పుస్తకాల్లో జగన్ ఫోటోలు ఎందుకని తన పాస్ పుస్తకాలను ప్రజలకు చూపారు. అందులో తమ భూములను అమ్ముకోవాలంటే ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుకోవడం దారుణమని పేర్కొన్నారు ఇటువంటి చట్టాలతో ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలియడం లేదని ప్రజల ఆస్తులను అనంగా పెట్టాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు కడప అసెంబ్లీ అభ్యర్థి అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుత శాసనసభ్యుడు 200 మంది ముస్లిం లపై కేసులు పెట్టించాడని అవినీతి ఆరోపణలలో పూర్తిగా కూలిపోయాడని ఇటువంటి వ్యక్తితో కలిసి ఉంటే అవమానమని భావించి తాను కాంగ్రెస్ పార్టీలో చేరి శాసనసభకు పోటీ చేస్తున్నానని ప్రజలు మంచి చెడును గమనించి ఓట్లు వేయాలని తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు పిసిసి మీడియా చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివకుమార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు కేసి వేణుగోపాల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు కమ్యూనిస్టుల పార్టీ నాయకులు మాజీ మంత్రి జిల్లా నాయకులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు సభా ప్రాంగణంలో ఉన్న జనవాని కంటే బయటే ఎక్కువమంది ఉండిపోయారు తల భావంతో సమావేశం మందిరంలో పాల్గొనలేక రోడ్లపై నుండి నాయకుల ప్రసంగాలను ఆలకించారు. మొత్తం పైన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంతో కడప పార్లమెంట్ స్థానాన్ని తప్పక గెలుచుకుందామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో శాసనసభ కూడా కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎన్నిక కావచ్చు అని సమావేశ అనంతరము ప్రజలు చర్చించుకోవడం విశేషం.

# చెక్‌పోస్టుల వద్ద ఇతర రాష్ట్రాల, జిల్లాల ఓటర్లను అనుమతించండి...

### జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్



నెల్లూరు మే 11(తరణం బ్యూరో )భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా మే 13న ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే ఓటర్లను చెక్‌పోస్టుల వద్ద ఇబ్బందులు లేకుండా అనుమతించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లు వారి వారి నియోజకవర్గాలకు వెళ్లి ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సహకరించాలని అధికారులకు సూచించారు. ఓటర్లు కూడా వారి వద్ద వున్న గుర్తింపు కార్డులను చెక్‌పోస్టుల వద్ద అధికారులు చూపించి సహకరించాలన్నారు.

# కురవంకలో చివరి రోజు జాతరను తలపించిన ఎన్నికల ప్రచారం.

మదనపల్లె మే 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : రాష్ట్రంలో ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. చివరి రోజైన శనివారం కురవంక పంచాయతీలో సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో జనజాతరల ప్రచారం జరిగింది.ఇందులో భాగంగా పంచాయతీ ప్రజలు సర్పంచ్ చలపతికి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్విరామంగా ప్రచారం నిర్వహించా రన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సిద్ధం సభలు పార్టీ శ్రేణులలో సరికొత్త జోష్ నింపాయన్నారు. పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డికి, పెత్తందారుల కూటమికి జరుగుతున్న ప్రతిష్టాత్మక మైన ఎన్నికల సంగ్రామంలో ప్రజలంతా సీఎంకు అండగా నిలవాలన్నారు. అదే విధంగా కురువంక పంచాయతీలో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల గెలుపు కోసం నిర్విరామంగా ప్రచారం నిర్వహించామన్నారు. తమ పంచాయతీ నుండి వైసీపీకి అధిక మెజారిటీ లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వైఎస్ఆర్సిపిని మరోసారి అధికారంలోకి తీసుకొస్తాయన్నారు. ఆయన పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. జగనన్న పాలన స్ఫూర్తిగా తీసుకుని కురువంక పంచాయతీని అభివృద్ధి చేశానన్నారు. పంచాయతీ ప్రజలు తనపైన చూపుతున్న ఆదరాభిమానాలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, నిస్సార్ అహ్మదులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పునీత్, ఇమ్రాన్, నవీన్, కురువంక కుమార్, కైఫ్ మోహన్, వాటర్ కుమార్, సాయి, వేమ నారాయణలు పాల్గొన్నారు.





# రాష్ట్ర మైనార్టీ నేత ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు వైసీపీలో చేరిక .

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిక .



కమలాపురం, మే 11(తరణం విలేఖరి)కమలాపురం నగర పంచాయతీలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు శనివారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు.వారికి వైఎస్ఆర్సిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో కడప పార్లమెంట్ అభ్యర్థి అవినాష్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇస్మాయిల్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందకిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న..రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 11 (తరణం ప్రతినిధి):తిలక్ నగర్ బతుకమ్మ కుంట రోడ్డు దగ్గర యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాజ్యసభ సభ్యులు బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎన్ లక్ష్మణ్ మాట్లాడుతూ..యాదవుల పట్ల అంకితభావంతో పనిచేసే పార్టీ బిజెపి పార్టీ అని, అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక సీట్లు కేటాయించిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. యాదవులంతా సంఘటితం కావాలని తమ ఓటు బ్యాంకుతో బిజెపిని గెలిపిస్తే తద్వారా యాదవుల రాజ్యాధికారానికి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి ఎంపీ కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని. ఈ యాదవ సమ్మేళనంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..రాజ్యాలు పాలించిన వారు యాదవులు అని అన్నారు. ఇక్కడ ఈ సభలో ఇంతమంది యాదవులతో ఆత్మీయ సమ్మేళనం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. యాదవ జాతి ఐక్యమత్యమే యాదవ రాజ్యాధికారం అని అన్నారు. దీనికై రాష్ట్రంలో ఉన్న యాదవులందరినీ ఐక్యం చేసి వారికి యాదవ రాజ్యాధికారం గురించి వివరించి వారిని మేలుకొలిపే బాధ్యత యాదవ నాయకులదె అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, అధ్యక్షులు చిట్టబోయిన నందకిషోర్ యాదవ్, గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, బేగంబజార్ కార్పోరేటర్ శంకర్ యాదవ్, కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ రమేష్ యాదవ్, సదన్ కా భాష లడ్డు యాదవ్, ఎర్రగుంట్ల ప్రభాకర్ యాదవ్, వక్తలు మల్లేష్ యాదవ్, జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్, జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంశీ యాదవ్, సినీ ఆర్టిస్టు కరాటే కళ్యాణి యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, గొర్రెల మేకముల పేపకందారుల జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, విజయవాడ వాస్తవ్యులు ఆల బాలయ్య శ్రీకృష్ణదేవరాయల గ్రంథం ప్రచురకర్త, బంధుమిత్రులు, పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలి..

## సీపీఎం నాయకుల విజ్ఞప్తి




శేరిలింగంపల్లి, మే 11(తరణం ప్రతిన్8ది):ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువ తను ఇబ్బందులకు గురిచేస్తున్న భారతీయ జనతా పార్టీకి గుణపాఠం చెప్పాలని శేరిలింగంపల్లి సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సీపీఎం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి.శోభన్, సభ్యులు వి.మాణిక్యం, కె.కృష్ణ, యస్.రవి, కె. కృష్ణారెడ్డి, బి. వరుణ్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా విపక్ష పార్టీలతో ఇండియా కూటమి ఏర్పడిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా బీజేపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం వీరోచితంగా పోరాడి పలువురు రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ధరలతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, నోట్ల రద్దు, కరోనా సమయాల్లో దేశ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మరో పక్క దేశ సంపద, వనరులు మొత్తం అంబాని, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేశారని విమర్శించారు. రైతులకు రుణ మాఫీ చెయ్యకుండా కార్పొరేట్ వాళ్ళ అప్పులు మాఫీ చేశారని ఆరోపించారు. ప్రజాగ్రహాన్ని పక్కదారి పట్టించేందుకు మతాల మధ్య చిచ్చు రేపుతున్నారని ధ్వజమెత్తారు. దేశ ప్రజలు బీజేపీ కుట్రలను అర్థం చేసుకుని ఈ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పుతారని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి అధికారం కోల్పోయి ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శోభన్ తో పాటు మాణిక్యం, కె.కృష్ణ, ఎస్.రవి, కె.కృష్ణారెడ్డి, బి.వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి

## చందానగర్ బీఅర్ఎస్ నాయకులు.
## .పారునంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, మే 11 (తరణం ప్రతినిధి):ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకు వచ్చి దేశం లోనే మొదటి స్థానంలో నిలిచేవిధంగా అభివృద్ధి చేసిన కేసిఆర్ కావాలా..అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి కావాలా, మీరే ఆలోచించుకోని ఓటు వేయాలని చందానగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పారునంది శ్రీకాంత్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతు..బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ ప్రతి గ్రామంలో మౌళిక వసతులు కల్పించి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు పరిచిన విషయాన్ని గుర్తు చేస్తు సీఎం రేవంత్ రెడ్డి వి అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కరని అనంతరం హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో తగిన గుణం పాఠం చెప్పాలని అన్నారు. ప్రజల్లో వ్యతిరేకత ఏర్పాడిందని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ కు ఓట్లు వేయించాలని కోరారు. బిఆర్ఎస్ పాలనలో ఉహించనంత అభివృద్ధి జరిగిందని వివరించారు. కాంగ్రెస్ 60 ఎండ్ల పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందన్న విషయాన్ని పరిశీలించు కోవాలని ప్రజలకు మిజ్ఞప్తి చేశారు. చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇద్దాం అని చందానగర్ బీఆర్ఎస్ నాయకులు పారునంది శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# మే 13న జరుగబోవు ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..మిర్యాల రాఘవరావు




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 11 (తరణం ప్రతినిధి):మే 13 జరుగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అధిక మెజారిటీతో హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించు కోవాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చిన కృష్ణదేవరాయ కాపు సంఘము, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మిర్యాల రాఘవరావు. ఈ ఎన్నికల సందర్భంగా తన కార్యాలయంలో రాఘవరావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఆమలు పరుస్తూ, బడుగు బలహీన వర్గాలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాలుగా అదుకుంటాడు మన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మనం ఓటు వేసి గెలిపించుకోవాలని. తద్వారా భావి తరాల భవిష్యత్తు, మనకు అందాల్సిన పథకాలు అన్ని సకాలంలో అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు మిర్యాల ప్రీతం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ లో బైక్ ర్యాలీ

## మాజీ కార్పొరేటర్..కొమిరిశెట్టి సాయిబాబు



శేరిలింగంపల్లి, మే 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ననక్ రాంగూడా కార్యాలయం నుండి రాయదుర్గం, టెలికామ్ నగర్, గచ్చిబౌలి, జిపిఆర్ఏ క్వార్టర్స్, గుల్మోహార్ పార్క్, నల్లగండ్ల, గోపన్ పల్లి, ఎన్టీఆర్ నగర్, గౌలిదొడ్డి, నానక్ రాంగూడ మీదుగా ఉదయం 11.00 గంటల నుండి గచ్చిబౌలి డివిజన్ లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ లు, కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అధిక మెజార్టీతో గెలిపించండి

## మాజీ కార్పొరేటర్.. కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, మే 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నేతాజీనగర్ లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గగెలుపు కొరకు ఇంటింటి ప్రచారాం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ..బీఆర్ఎస్ అభ్యర్థి మంచి మెజార్టీతో గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గం ను ఎంపీ ఫండ్ తో అభివృద్ధి చేస్తారని ప్రజలకు వివరించారు. ఏ సమస్యలు, ఉన్న మా దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కరిస్తాము అని హామీ ఇచ్చారు. కొండంత ధైర్యాన్ని ఇచ్చే నేత కాసాని జ్ఞానేశ్వర్ అనీ తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి మే 13న జరిగే ఎన్నికల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి మన అందరి బంధువు కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించి గెలిపించాలి అనీ ఓటర్ల ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం..

## ఎం. రాఘవరావు



శేరిలింగంపల్లి, మే 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పరిధిలో గల చందానగర్ డివిజన్ లోని సాయి శ్రీనివాసం అపార్ట్మెంట్ లో మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన కార్యక్రమంలో మిరియాల రాఘవరావు మాట్లాడుతూ.. రంజిత్ రెడ్డి ప్రజల మనిషి, ఎల్లప్పుడూ ప్రజల అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి ఇలాంటి ఒక వ్యక్తికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్, చందానగర్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, శేరిలింగంపల్లి డివిజన్ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, నాగభూషణ్, రఘుపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్రావు, హరీష్, రామచందర్ జి, మిరియాల ప్రితం, రాజు, శేఖర్ రెడ్డి, సుబ్బారావు, త్రినాథ్, యాదయ్య, రాజీవ్ నగర్, వెంకటాద్రి నగర్, చందానగర్, వాసులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బారీ మెజారిటీతో రఘునందన్ రావుని గెలిపిద్దాం.

## .ఎడ్ల రమేష్
## దేశం బాగుండాలి అంటే మరోసారి మోదీ పీఎం కావాలి..గోదావరి అంజిరెడ్డి




పఠాన్ చేరు, మే 11 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కొరకు ఎడ్ల రమేష్ అధ్వర్యంలో బారి ఎత్తున హాజరైన బీజేపీ కార్యకర్తలు, ఎడ్ల రమేష్ అన్న అభిమానులు, బీరంగూడ లోని శ్రీ బాలాజీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గెలుపు కొరకై అమీన్ పూర్ పట్టణ ఆత్మీయ సమ్మేళనం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమీన్ పూర్ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ అధ్వరంలో గణంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి అమీన్ పూర్ మున్సిపాలిటీ లోని బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ..మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుని బారి మెజారిటీ తో గెలిపించాలని, దేశం కోసం ధర్మంకోసం ప్రధాన మంత్రి మోదీ ని మరొక సారి ప్రదానిని చేయాలని, మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుని బారి మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కి పంపాలని ఎడ్ల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

12.05_Thur-Tharanam 1-8.qxd 5/11/2024 9:10 PM Page 6



# రైతుల తడిసిన ధాన్యన్నీ కొనుగోలు చేస్తాం

### ఆడిసినల్ కలెక్టర్ కిషోర్ కుమార్ హామీ



ఖానాపూర్ మే 11(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో గత రెండు రోజుల గా కురిసిన అకాల వర్షం తో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ హామీ ఇచ్చారు శుక్రవారం రైతులు రోడ్డు ఎక్కడంతో ఆడిసినల్ కలెక్టర్ స్పందించి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి పాక్స్ అధికారితో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే రైతులకు కవర్లు ఇచ్చి ప్రతి గింజని కొనుగోలు చేయాలని కిషోర్ కుమార్ ఆదేశించారు రెండు రోజుల వర్షాలకు ఖానాపూర్ మార్కెట్ యార్డులో ధాన్యం తడువడంతో రైతుల నిన్న ధర్నా చేయడంతో రైతుల తడిసిన ధాన్యాన్ని చూసి అరబెట్టి వెంటనే కొనుగోలు చేయాలని పి ఎ సి ఎస్ అధికారికి సూచించి నట్లు తెలిపారు వెంటనే కవర్లు ఇస్తారని రైతులకు శాశ్వత పరిష్కారం కొరకు మార్కెట్ అధికారులతో మాట్లాడా నన్నారు రైతులను అదుకుంటామని ఆడిసినల్ కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు ఈయన వెంట ఖానాపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విభూది రాజేశ్వర్ తదితరులు ఉన్నారు

# ఖానాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొజ్జు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ




ఖానాపూర్ మే 11(తరణం బ్యూరో ) ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ.. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి, ఉట్నూర్, జన్నారం, దస్తురాబాద్, కడెం, ఖానాపూర్ మండల కేంద్రాలలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సబ్బండ వర్గాలకు న్యాయం చేకురుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి.. వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మే 11 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అల్విన్ కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు పవన్, శ్రీను కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నల్ల సంజీవ రెడ్డి, బి.కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యం అని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్ల సంజీవరెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా మెలగాలి

### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్






నిర్మల్ మే11(తరణం బ్యూరో ) పార్లమెంట్ ఎన్నికల విధులను నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే నిర్మల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అధికారులకు ఎన్నికల్లో పాటించవలసిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు. పోలింగ్ కు ఒకరోజు ముందు ఉదయం సకాలంలో ఈవీఎం పంపిణీ కేంద్రానికి వచ్చి అన్ని రకాల ప్రక్రియలు పూర్తిచేసి మద్యాహ్న సమాయానికల్లా పోలింగ్ కేంద్రాలకు బయలుదేరాలని ఆదేశించారు. పోలింగ్ జరిగే సమయంలో నిర్దేశించిన డేటా ఎంట్రీ యాప్ లో సమయానికి పోలింగ్ శాతానికి సంబందించిన వివరాలను పంపవల్సిందిగా ఆదేశించారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో ఈవీఎం యంత్రాలలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తి పోలింగ్ నిలిచిపోతే పోలింగ్ ను తిరిగి త్వరితగతిన ప్రారంభించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించే అన్ని రకాల రిజిస్టర్లు, ఫారాలు నింపుటపై అవగాహన కల్పించారు. రిజిస్టర్లు, ఫారలు నింపే క్రమంలో ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి గానీ, ఓటర్లకు గానీ అనారోగ్య సమస్యలు ఏర్పడితే అత్యవసర వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు. పోలంగ్ కేంద్రాల సమీపంలో రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు, త్రాగు నీరు, మజ్జిగ వంటివి పంపిణీ చేయకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు ఎన్నికలపై సిబ్బందికి ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకల్యాణి, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో పోలీస్ కవాతు

### నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఖానాపూర్ మే 11(తరణం బ్యూరో ) ఓటు హక్కును పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా వినియోగించుకోవాలని ఖానాపూర్ సిఐ సైదా రావ్ అన్నారు శనివారం నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశానుసారం ఖానాపూర్ పట్టణంలో వీధుల్లో ఐ డి బి పి సెంటర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తర్వాత నిర్వహించి ఓటర్లలో భయాందోళన తొలగించామని సిఐ అన్నారు ఈ ర్యాలీలో ఖానాపూర్ ఎస్సై లింబాద్రి 50 మంది సెంటర్ పోలీస్ బృందం పాల్గొన్నారు

# చివరి రోజు వైకాపా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు కోసం భారీ ఎత్తున బైక్ ర్యాలీ.

### అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా.



మదనపల్లి మే 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం 14వ వార్డు నుండి అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా చివరి రోజు శనివారం వైఎస్ఆర్సిపి ఎంపీ మరియు ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోసం భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్టిసి బస్టాండ్ వరకు చేరుకోగానే అంబేద్కర్ సర్కిల్ లో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి, మరియు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ర్యాలీ లో పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తేనే పేదలందరికీ, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు యధా విధిగా అందు తాయని వివరించారు. అలాగే 14 వార్డు నందు కౌన్సిలర్ షేక్ షబానా ఆధ్వర్యంలో ఇంటింటి కి వెళ్ళి వైకాపా మేనిఫెస్టో ను వివరిస్తూ కరపత్రాలు అందిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ను, ఎంపీ అభ్యర్థి పి. వి. మిథున్ రెడ్డి లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్ళ గా ప్రతి ఇంటికి అందిన సంక్షేమ కార్యక్రమాలు తిరిగి అలాగే కొన సాగాలంటే జగనన్నే అధికారం లోకి రావాలన్నారు. ఈ సందర్బంగా అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా మాట్లాడుతూ తండ్రికి మించిన తనయుడుగా ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేసే ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి చేయడమే అజెండాగా పనిచేసే ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అన్నారు. కావున సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా జగనన్న పాలనను ఆశీర్వదించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల

### ఖానాపూర్ లో పోలింగ్ బూత్లను సందర్శించిన ఎస్పీ




ఖానాపూర్ 11(తరణం బ్యూరో ) ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని డాక్టర్ జానకి షర్మిల అన్నారు ఖానాపూర్ పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాలలో గల ఆరు పోలింగ్ బూత్లను సమీక్షించారు ఓటర్లకు సక్రమమైన వసతులు కల్పించాలని శాంతి భద్రతలకు భంగం కలగకుండా మెలగాలని ఖానాపూర్ సిఐ సైదారావు ఎస్సై లింబాద్రిలను ఆదేశించారు ఎండలు తాకిడి అధికంగా ఉండడం వల్ల తగు జాగ్రత్తలు తీసుకొని ఓటర్లు ప్రశాంతంగా వినయోగించు కోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గల పోలింగ్ బూత్లను ఆమె స్వయంగా సమీక్షించారు

12.05_Thur-Tharanam 1-8.qxd 5/11/2024 9:10 PM Page 7



# అన్నమయ్య జిల్లాలో అమలులోకి వచ్చిన సెక్షన్ 144....

### మే 11 సాయంకాలం 6 గంటల నుంచి
### జూన్ 6 వరకు అమలు....
### . జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్
### ఎం. అభిషిక్త్ కిషోర్

అన్నమయ్య మే 11 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లాలో ఈనెల 11వ తారీకు సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6వ తారీకు వరకు సెక్షన్ 144 అమలులో

ఉంటుందని జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు మరియు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు - 2024 నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి మరియు ఎన్నికల నిర్వహణలో అవాంఛనీయ సంఘటనలను నివారించడం కోసం అన్నమయ్య జిల్లాలో క్రింద తెలిపిన విధంగా సిర్ పిసి 1973 లోని సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు. . ఈ క్రింద తెలిపిన విషయాలపై మినహా ఇతర ఎటువంటి కార్యక్రమాలకు 05 లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం సెక్షన్ 144 క్రింద నేరంగా పరిగణించబడుతుంది. . ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు. అత్యవసర సేవలు విధులలో ఉన్న ఉద్యోగులు ( వైద్య శాఖ, అగ్నిమాపక శాఖ, చట్టాల అమలులో ఉన్న అధికారులు, తదితరులు). చట్టానికి లోబడి పని చేస్తున్న వ్యాపారాలు సాంస్కృతిక మరియు మతపరమైన సమావేశాలు వ్యవసాయం మరియు దానికి సంబంధించిన ఇతర పనులుఎం సి సి అమలుకు లోబడి రాజకీయ పార్టీల ప్రచారాలు పరీక్షల నిర్వహణ మరియు ఇతర అత్యవసర పనులలో ఉన్న విద్యాసంస్థలు. నిబంధనలకు లోబడి పని చేస్తున్న పార్కులు, మైదానాలు మరియు వినోద కేంద్రాలు ఎం



సి సి కి లోబడి ఎన్నికల ప్రచారాల కోసం ఎన్నికల సంఘం అనుమతించిన వారు తప్ప ఇతరులు ఎవరు లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం నిషిద్ధం. బహిరంగ సభలకు మరియు ఇతర ఎటువంటి ఎన్నికల ప్రచారానికైనా ముందస్తు అనుమతులు తప్పనిసరి. బహిరంగ ప్రదేశాలలో పటాసులను కాల్చడం నిషిద్ధం.పోలీస్ శాఖ వారిచే అనుమతులు పొందిన వారు మినహా ఎవరైనా అన్ని లైసెన్సుడ్ తుపాకీలను దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలి. ఈ నియమ నిబంధనలు మే 11 సాయంకాలం 6 గంటల నుంచి జూన్ 6 వరకు ఉంటాయని జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు. ఈ నియమ నిబంధనలు ఏ వ్యక్తి అయినా పాటించకపోతే ఐపిసి సెక్షన్ 188 కింద శిక్షార్హులు అవుతారని తెలిపారు.

# మీ అమూల్యమైన రెండు ఓట్లు వై కాపాకే వేయాలి

### మారు మూల గ్రామాల ఓటర్లకు ఆకేపాటి అభ్యర్థన



రాజంపేట. మే. 11 (తరణం ప్రతినిధి)ఈనెల 13వ తేదీ జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరు రాజంపేట పార్లమెంట్ అసెంబ్లీ అభ్యర్థులకు సంబంధించి మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేయాలని రాజంపేట అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి ఆకే పాటి అమర్నాథ రెడ్డి, ఆయన సోదరుడు ఆకేపాటి మురళి రెడ్డిలు మారుమూల గ్రామాల్లోని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు అయిన శనివారం రాజంపేట మండలంలోని మారుమూల గ్రామాలైన ఏకిరిపల్లి, బగ్గిడి పల్లి,చింతల కొన,నూతి పల్లి, పులపత్తూరు, తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో మమేకమై జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని వాళ్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అమర, భీము సుబ్బారెడ్డి, సర్పంచ్ జగన్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, మహేష్ రాజు, బాలకృష్ణ, రాజు, వెంకటేశు, కృష్ణ, సుబ్బరాయుడు, తదితరులు ఉన్నారు.

# రాయచోటి నియోజకవర్గం ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి

### ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు
### అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే
### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

అన్నమయ్య మే 11 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో వైసీపీ కార్యాలయంలోశనివారం స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిపాత్రికేయుల సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత నాలుగు పర్యాయాలుగా రాయచోటి నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధిని చూసినియోజకవర్గ ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసివేయించి అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండిబటన్ నొక్కి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు.గతంలో ఉన్న రాయచోటికిఇప్పుడున్న రాయచోటిలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందనిపిస్తేనే నాకు ఓటెయ్యండన్నారు.తర తరాలుగా ఎంఆర్ఓ కార్యాలయానికే పరిమితమైన రాయచోటిలో కలెక్టర్, ఎస్ పి కార్యాలయాలతో పాటు 95 ప్రధాన కార్యాలయాలతో కళకళలాడుచుండడంలో నాకష్టం దాగుందనిపిస్తేనే నాకు ఓటెయ్యాలన్నారు.అదేవిధంగా..హిందూ ముస్లింల ఐక్యతకు నేను పడిన ఆరాటాన్ని గుర్థించి కరోనా పరిస్థితులలో ప్రజలకు తోడుగా నిలిచాననిపిస్తేనే నాకు ఓటు వేసి వేయించి...ఎమ్మెల్యే గా నన్ను , ఎమ్ పి గా పీవీ మిథున్ రెడ్డి అఖండ మెజార్టీతో



గెలిపించి ఆశీర్వదించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఫయాద్ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఫయాజ్ భాష,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల చూపు మహిళా సంఘాల వైపు!

### మద్దతు కూడగట్టేందుకే పార్టీల వ్యూహాలు



రాజంపేట.మే.11 (తరణం ప్రతినిధి)సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ పూర్తయింది. అధికారంగ రంగంలో ఉన్నటువంటి అభ్యర్థులపై స్పష్టత వచ్చింది .దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. అయితే నియోజకవర్గం లో ఓటర్ల నాడి పసిగట్టడం అభ్యర్థులకు పరీక్షగా మారుతుంది. ఎవరిని పలకరించిన మా ఓటు మీకే అని చెబుతుండడంతో అభ్యర్థుల్లో చివరకు ఏమవుతుందోనని భయం వెంటాడుతుంది .గెలుపోటముల్లో ప్రధాన భూమిక పోషించే మహిళా ఓటర్లను ప్రసన్నం చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల మద్దతు కూడగట్టేందుకు అభ్యర్థులంతా రకరకాల యు హాలు రూపొందిస్తున్నారు .హామీలు గుప్పిస్తూ..నియోజవర్గంలో మొత్తం 2.41 లక్షల మంది ఓటర్లు ఉంటే అందులో అత్యధిక శాతం మంది మహిళా ఓటర్లు ఉ న్నారు. గట్టి ఓటు బ్యాంకు బాగా భావించే మహిళా సంఘాల వైపు ప్రధాన పార్టీల అభ్యర్థులు దృష్టి సారించారు. రాజంపేట నియోజకవర్గంలో అధికార లెక్కల ప్రకారం ఐదు నుంచి ఆరువేల మహిళా డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. ఒక్కొక్క గ్రూపు పదిమంది సభ్యులు ఉంటారు. ఇవి కాకుండా 100 సమాఖ్య గ్రూపులో ఉన్నాయి వాటిలో ఒక్కో గ్రూపులో 25 మంది ఉంటారు. ఆయా గ్రూపుల్లో 70000 వేలమంది మహిళలు ఉన్నారు. వారిని ఆకట్టుకునేందుకు స్థానికంగా ఉండే ద్వితీయ శ్రేణి నాయకులు రంగంలోకి దిగారు. ఆయా గ్రూపు లీడర్లతో రాయబారాలు సాగిస్తున్నారు. అభ్యర్థులు సూచనలు సలహాలు మేరకు గ్రూపుల్లోని సభ్యులు ఏమి కోరిన ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారనీ సమాచారం. తమ సూచించిన అభ్యర్థికి మద్దతుగా నిలవడమే కాకుండా వారి బంధుమిత్రులు ఓట్లు కూడా దక్కేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. గెలిస్తే రెండు పడకల గదిలో ఇల్లు రాయితీ రుణాలు ఇతర వనరులు సమకూర్చామని హామీలు ఇస్తున్నారు. అభ్యర్థుల సతీమణులు ప్రత్యేకించి మహిళా ఓటర్లను కలుస్తున్నారు. తమ బంధువులకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

# నోటు ఇస్తాడా... నొక్కేస్తాడా!

### పంపిణీల పర్వంలోనూ నేతల గుబులు
### సొంత వారికే పంపకాల అప్పగింత
### కింద స్థాయి నాయకుల్ని నమ్మేదే లె
### అంటున్న అభ్యర్థులు

రాజంపేట.మే.11 (తరణం ప్రతినిధి)ప్రచారం తుది అంకానికి చేరుకోవడం ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో అభ్యర్థులకు పంపకాల తలనొప్పులు మొదలయ్యాయి .ఆ బాధ్యతలు తమకే అప్పజెప్పాలంటూ డివిజన్ బూత్ స్థాయి నాయకులు ఉదయాన్నే నేతలు ఇంటి వద్ద తిష్ట వేస్తున్నారు. బాధ్యతలు అప్పగించాలని కొందరు డివిజన్ స్థాయి బాధ్యతలు ఇవ్వాలని మరికొందరు సామాజిక వర్గాల వారిగా ఓటేస్తామని చివరి రోజు ర్యాలీలకు జనాలు తీసుకొస్తామని ఇంకొందరు వస్తుండడంతో అభ్యర్థులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. సందట్లో సడే మియా మాదిరిగా గల్లీ నాయకులు ,కుల సంఘాల నేతలు, అభ్యర్థుల వద్ద వరుస కడుతున్నారు. గంపగుత్తగా ఓట్లు వేస్తామంటూ బేరసారాలు సాగిస్తున్నారు. చివరికి డబ్బు తీసుకొని ఓట్లు వేయించకపోతే పరిస్థితి ఏమిటనే ఆందోళన సైతం అభ్యర్థులు కనిపిస్తుంది .వెనకడుగు వేద్దామంటే వారి ప్రభావం ఎలా ఉంటుందోనని ఆలోచిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన పార్టీ అభ్యర్థి వద్దకు శనివారం నాయకులు ఓటర్ జాబితాతో వచ్చి తమ డివిజన్లో 1000 నుంచి1500 ఓట్లు వేయిస్తామంటూ ఒక్కొక్కరు 15 నుంచి 20 లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. అక్కడ ప్రతికూల సమాధానం రావడంతో మరో పార్టీ అభ్యర్థి వద్ద మంతనాలు ప్రారంభించారు. మండల పరిధిలోని కొందరు పోలింగ్ బూత్ ఏజెంట్లు తమ నేత అడిగినంత డబ్బు ఇవ్వలేదని కోపంతో ప్రత్యర్థి పార్టీ నేతను అనుకూలంగా పని చేస్తాం అంటూ ఆ పార్టీ కండువా కప్పుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. పోలింగ్ తేదీకి రెండు రోజులు గడువు మాత్రమే ఉండడంతో ఒక్కో మండలానికి కోట్ల రూపాయలు ఇవ్వాల్సి వస్తుంది. క్షేత్రస్థాయిలో సొమ్మంతా చేరవేస్తారా మధ్యలో నొక్కేస్తారా అనే అనుమానంతో వీరిపై నిఘాకు అభ్యర్థులకు సంబంధించిన వారిని కొంతమందిని ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. గతంలో ఒకసారి నగదు పంపిణీ సరిగా చేయక పోవడంతో ఇక్కడ అభ్యర్థి ఓడిపోయారని ప్రధాన అనుచరులు చెబుతున్నారు. మరో వైపు కొన్ని చోట్ల ముందు జాగ్రత్తగా మద్యం నిలవలు చేస్తున్నారు. వాళ్లు అలా.. వీళ్లు ఇలా..ఈ ఎన్నికల్లో అందిన కాడికి సర్దేద్దామని కిందిస్థాయి నాయకులు భావిస్తుంటే ఆచితూచి అడగాలని అభ్యర్థులు అనుకుంటున్నారు. ఓటేసే వారికి 2000 నుంచి 3000 వరకు పెంచాలని ప్రతిపాదనలు నాయకులు అభ్యర్థుల ముందు ఉంచుతున్నారు. ఇప్పటికే వైసిపి నేతలు రాజంపేట నియోజవర్గంలో అన్ని మండలాల్లోని వారికి ఓటుకు 3000 వెలు చొప్పున అందజేశారని, మనం చాలా వెనకబడి ఉన్నామని కూటమి అభ్యర్థుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కూటమి అభ్యర్థుల విజయం కోసం డబ్బు ఏ స్థాయిలో పంచాలోనని తర్జనభజన పడుతున్నారు బూతు డివిజన్ స్థాయి బాధ్యతలు అప్పగించి డబ్బు చేతిలో పెట్టాలని నాయకులు చేస్తుంటే డబ్బు ఇవ్వలేను దేవుడు పై భారం వేసా అదృష్టం ఉంటే గెలుస్తా లేదంటే లేదని కొందరు చేతులెత్తిస్తున్నారు. ఇంకొందరు ఎంతో కొంత చేతుల్లో పెట్టి ఇంత ఇవ్వగలరని సర్దుకోవాలని కూటమి అభ్యర్థుల విజయం కోసం డబ్బు ఏ స్థాయిలో పంచాలోనని తర్జనభజన పడుతున్నారు. బూతు డివిజన్ స్థాయి బాధ్యతలు అప్పగించి డబ్బు చేతిలో పెట్టాలని నాయకులు చేస్తుంటే డబ్బు ఇవ్వలేను దేవుడు పై భారం వేసా అదృష్టం ఉంటే గెలుస్తా లేదంటే లేదని కొందరు చేతులెత్తిస్తున్నారు .ఇంకొందరు ఎంతో కొంత చేతుల్లో పెట్టి ఇంత ఇవ్వగలరని సర్దుకోవాలని బుజ్జగిస్తున్నారు. డబ్బు ప్రభావం ఎన్నికల్లో అభ్యర్థుల విజయాలకు దోహదపడుతుందా లేదా అన్న విషయాన్ని ఎన్నికల ఫలితాలు వరకు వేచి చూడాల్సిందే..

# రాహుల్ గాంధీ సభలో పాల్గొన్న మల్లెల పవన్ కుమార్ రెడ్డి.

మదనపల్లె మే 11, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఎన్నికల ప్రచారంలో భాగంగా కడపలో ఏపీసీసీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థి వై.ఎస్.షర్మిల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ప్రచార ముగింపు సభకు ముఖ్య అతిథిగా ఆ పార్టీ అగ్రనేత, సోనియా గాంధీ తనయుడు రాహుల్ గాంధీ విచ్చేశారు. ఈ సభకు మదనపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా ముందుగా ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రసంగం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని, ఏపీ ప్రజలను ఆలోచింప జేసే విధంగా ఉ ఒదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదా, రైతు రుణమాఫీ అమలు, కడప బెంగళూరు రైల్వే లైను, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 వేలు తదితర హామీలను నెరవేరుస్తామని ఆయన తెలిపారన్నారు. ఏపీకి తీవ్ర అన్యాయం చేసిన భారతీయ జనతా పార్టీతో వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలు అంటకాగు తున్నాయని ఆ పార్టీలకి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు కొరకు



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యంత మెజారిటీతో గెలిపించాలని రాహుల్ గాంధీ కోరడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సభకు ప్రజలు స్వచ్ఛంధంగా తరలి రావడం కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సంకేతమన్నారు.

# తెలుగుదేశం పార్టీని ఆదరించండి

### నది కైరవాడి తెలుగుదేశం పార్టీ
### నాయకులు వీరారెడ్డి



కర్నూల్ మే 11 తరణం బ్యూరో నందవరం మండలం నది కైరవడి గ్రామం లో నాయకులు వీరారెడ్డి ,ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ అభ్యర్థి బీవీ జగనేశ్వర రెడ్డికి, ఓటు వేసి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఓటర్లను ఉద్దేశించి కోరారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తారని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు నదీ కైరవాడ గ్రామంలో గ్రామంలో ఈవీఎంతో ఓటు అవగాహన కార్యక్రమం చేపట్టారు . కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓటు హక్కు వినియోగంలో.. వెనుకంజ వేయకూడదు..!!

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మే 11 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి 13న జరిగే పోలింగ్ లో ఓటు హక్కు వినియోగంలో.. ఈ ఒక్కరు వెనుకంజ వేయకూడదని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో పోలింగ్ ప్రక్రియ సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. డిఆర్వో గంగాధర్ గౌడ్ తోకలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి అమలులోకి వచ్చిన 48 గంటల నిశ్శబ్ద కాలం (సైలెన్స్ పీరియడ్) లో.. ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ.. ఎన్నికల నిబంధనలను తూచా తప్పక పాటించాలని తెలిపారు. పోలింగ్ సజావుగా, సమ్మిళితంగా నిర్వహించేందుకు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నామన్నారు. సమగ్ర ఓటరు భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి నిర్దిష్ట ఓటరు గ్రూపులకు హెూమ్ ఓటింగ్ తో పాటు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇప్పటికే ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు.ఎలక్టోరల్ డెమోగ్రాఫిక్స్ మరియు స్టాటిస్టిక్స్..-అసెంబ్లీ నియోజకవర్గాలు: 7-పార్లమెంటరీ నియోజకవర్గం: 101.01.2024 నాటికి అంచనా వేసిన జనాభా: 22,47,356 (పురుషులు: 11,11,359బీ స్త్రీలు: 11,35,997బీ లింగ నిష్పత్తి: 1022)మొత్తం ఓటర్లు : 16,39,066 (పురుషులు: 8,00,857బీ స్త్రీలు: 8,37,993బీ థర్డ్ జెండర్: 216బీ ఈ పి నిష్పత్తి: 729బీ లింగ నిష్పత్తి: 1,046)కొత్త ఓటర్లు (వయస్సు 18-19): 45,196 (2.77 శాతం),వికలాంగులు ( పిడబ్ల్యుడి) ఓటర్లు: 18,532, 85 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల ఓటర్లు: 7,365పోల్ టర్న్అవుట్:లి 2014-77.56 శాతంబీ 2019-78.83 శాతంవి ఐ ఎస్ పంపిణీ: 98.86 శాతం ఓటర్ స్లిప్పులు మరియు 98.96 శాతం ఓటర్ గైడ్ల పంపిణీ పూర్తయింది.ఽపోలింగ్ మౌలిక సదుపాయాలు..మొత్తం పోలింగ్ స్టేషన్లు: 2,035 (వైయస్సార్ జిల్లా-1941ం22-సహాయక పిఎస్ బీ ఆర్ జె పి టి పార్ట్-72)బీమొత్తం పోలింగ్ స్టేషన్ స్థానాలు - 1,359 (వైయస్సార్ జిల్లా- 1,302, ఆర్ జె పి టి పార్ట్-57) క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్: 527(వైఎస్ఆర్ జిల్లా -511బీ రాజంపేట పార్ట్-16)ఽసమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు: 10 పిఎస్ఎల్ లో 14 పోలింగ్ స్టేషన్లువెబ్‌కాస్టింగ్ %ఒ% వీడియోగ్రఫీ: 1,222 (62.25 శాతం) పిఎస్ లు వెబ్‌కాస్టింగ్‌తో కవర్ చేయబడ్డాయి %ఒ% 741 (37.75 శాతం) పిఎస్ లు ఫోటోగ్రఫీ తో ఉన్నాయి.పి డబ్ల్యూ డి. పి ఎస్ ఎస్ 2(196- ఎంపీపీ స్కూల్ కడప , 15-జెడ్ పి హెచ్ ఎస్ ఈస్టర్న్ రూమ్ రాజుపాలెం (ప్రొద్దుటూరు )-పింక్ పోలింగ్ స్టేషన్లు:7బీ 1 కడప -192 -శ్రీ చైతన్య స్కూల్ ఈస్ట్ సైడ్ రూమ్, 2 పి ఎల్ వీడి-133- ఎంపీపీ స్కూల్ పులివెందుల3 బద్వేల్ -72 -ఎంపీపీ స్కూల్ రాజా సాహెబ్ పేట4-కమలాపురం -259- ఎంపీ యు యు పి స్కూల్ విశ్వనాధపురం5 -జే ఎం డి-101- పతంగి రామన్న రావు గవర్నమెంట్ హై స్కూల్ 6. ప్రొద్దుటూరు-173-పిఎస్ ఎంపీ స్కూల్ ప్రొద్దుటూరు 7-మైదుకూరు-214 పిఎస్ ఎంపీపీ ఎస్ స్కూల్-రాజకీయ పార్టీలతో సమావేశం..రాజకీయ పార్టీ సమావేశాలు: 44 (జిల్లా స్థాయి), 236 (రిటర్నింగ్ అధికారి స్థాయి)ఽఈవీఎంఎస్..నియంత్రణ యూనిట్లు (సి యు లు): 4,712 (99- రిజర్వ్-48-ఏ సిం51-పి సి)బ్యాలెట్ యూనిట్లు (బి యులు): 4,712 (319- రిజర్వ్-120-ఏసిం199-పి సి)వివి ప్యాట్స్: 5,158 (555- రిజర్వ్-277-ఏసి ం278-పి సి)సి-విజిల్ ఫిర్యాదులు: 862 ఫిర్యాదులు నమోదయ్యాయి 372 క్లియర్ చేయబడ్డాయి మరియు 490 తొలగించబడ్డాయి.సిబ్బంది మరియు బృందాలు:మైక్రో అబ్జర్వర్లు: 337 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ స్థానాలతో సహా పోలింగ్ స్టేషన్లలో 610 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ఎం ఓ లుగా నియమించారు.సెక్టార్ ఆఫీసర్లు: 214 మందిని అన్ని సెక్టార్లలో ఏసీతో నియమించారు.పోలింగ్ సిబ్బంది: ప్రిసైడింగ్ అధికారి (పిఓ):2,334బీ అసిస్ట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఏపీవో)-2,336బీప్రిసైడింగ్ అధికారులు: 2,442 (115 శాతం)లో 2,334అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు: 2,442 (115 శాతం)లో 2,336ఇతర పోలింగ్ అధికారులు: 9,768 (115 శాతం)లో 9,360ఽశిక్షణలు ..శిక్షణలు పూర్తయ్యాయి: %ూమీూ, ాూమీూ, ాూ, ాూాూ, చీూ, దీూూ, ూూ, వీజజ ఒ% మైక్రో అబ్జర్వర్లు, మీడియా బృందాలు, వీడియోగ్రాఫర్లు మరియు రాజకీయ పార్టీలు.ఽఓటరు గుర్తింపు :ఏ పిక్ కార్డులు రూపొందించబడ్డాయి: 3,04,685బీ పంపిణీ చేయబడింది: పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా 3,02,621 మరియు మిగిలినవి 2,064 బి ఎల్ ఓస్ ద్వారా పంపిణీ చేయబడ్డాయి.ఽచట్టం ..సీజ్‌లు : 16 మార్చి 2024 నుండి ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మొత్తం 1,188 లక్షలు, నగదు-407 లక్షలు, బంగారం-625 లక్షలు (9.5కిలోలు)బీ వెండి- 14 లక్షలు (21.67 కేజీలు)బీ మద్యం-68 లక్షలు (16,577 లీటర్లు)బీ వాహనాలు- 43.16 లక్షలు (16 వాహనాలు), గంజాయి- 1.75 (17 కిలోలు).విడుదలలు : ఇప్పటి వరకు 272 లక్షలు మొత్తం విడుదల, 765 లక్షలు తదుపరి చర్య కోసం ఐటి శాఖకు సూచించబడ్డాయి మరియు 3.5 లక్షలు పరిశీలన కోసం మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.ఽకమ్యూనికేషన్ ఛానెల్‌లు..జిల్లా-స్థాయి కంట్రోల్ రూమ్: షెడ్యూల్ తేదీ నుండి 24 గంటలూ పని చేయడానికి ఎం సి ఎం సి, ఈ ఎం ఎం సి , వి వి టి , ఖర్చు అండ్ లా అండ్ ఆర్డర్ కాల్‌ల కోసం నిజ-సమయ సహాయం మరియు ప్రశ్నల కోసం ఏర్పాటు చేయబడింది. ముఖ్యమైన సూచనలు:మే 13 పోలింగ్ రోజు, ఇది సజావుగా మరియు సురక్షితంగా ఉండేలా మేము అన్ని చర్యలు తీసుకున్నాము. అర్హులైన ఓటర్లందరికీ సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే వాతావరణాన్ని అందించడానికి పోలింగ్ స్టేషన్‌లను సిద్ధం చేయడం జరిగింది.వారి పోలింగ్ బూత్‌ను కనుగొనడంలో లేదా ఓటింగ్ ప్రక్రియను అర్థం చేసుకోవడంలో మద్దతు అవసరమయ్యే ఏ వ్యక్తికైనా సహాయం చేయడానికి ఓటరు సహాయ బృందాలు అన్ని పోలింగ్ స్థానాల వద్ద ఉంచబడతాయి.వృద్ధులు, వికలాంగులు మరియు సహాయం అవసరమయ్యే ఇతరులను చేర్చుకునేలా మేము ప్రత్యేక ఏర్పాట్లు చేసాము. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వీల్‌చైర్ యాక్సెస్‌బిలిటీని కలిగి ఉంటుంది, ఇందులో ర్యాంప్‌లు మరియు వాలంటీర్లు చైతన్య సవాళ్లతో ఓటర్లకు సహాయపడతాయి.పోలింగ్ సిబ్బందికి వసతి, ఫర్నీచర్, ఆహారం, తాగునీరు, విద్యుత్‌తో పాటు టాయిలెట్ సౌకర్యాల కోసం ఏర్పాట్లు చేయబడ్డాయి %ఒ% మహిళా మరియు పిడబ్ల్యుడి పోలింగ్ సిబ్బందికి వారి గోప్యతకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి.13 మే 2024న తమ ఓటును వినియోగించుకోవడానికి పోల్ కోసం నోటిఫై చేయబడిన ప్రాంతంలో ఉన్న పబ్లిక్ %ఒ% ప్రైవేట్ అండర్ టేకింగ్‌లు/సంస్థలకు స్థానిక సెలవుగా ప్రకటించబడింది.ప్రతి పోలింగ్ స్టేషన్ కు వైద్య సదుపాయాల ఏర్పాట్లు ఏఎన్ఎం ట్యాగింగ్ కూడా పూర్తయింది.పోలింగ్ పార్టీలు అండ్ ఈవీఎంల కోసం అన్ని వాహనాల ఏర్పాట్లు డి సి ఆర్ సి లో పూర్తయ్యాయి మరియు మే 12వ తేదీ ఉదయం 6.30 నుండి 13 మే 14 మే 2024 వరకు ఉదయం 2 వరకు ఒక ఏ/సి నుండి మరొక ఏ/సి బస్ డిపోకు బస్సు ఏర్పాట్లు జరిగాయి. బి ఈ ఎల్ ఇంజనీర్ల విస్తరణ , ఏ ఎల్ ఎం టి ఎస్ ఈవీఎం/వివిపిఏటి పనితీరు నిర్వహణ కోసం వివో ల సహాయం కోసం వేర్వేరు ప్రదేశాలలో నియమించబడ్డాయి.పోలీసు భద్రతతో ఈవీఎం/వివిపిఏటి కదలిక కోసం జిపిఎస్ ట్రాకింగ్ వాహనాలు ఏర్పాటు చేయబడ్డాయి.నిరంతర విద్యుత్ సరఫరా, అగ్నిమాపక యంత్రం, లాగ్‌బుక్, డ్యూటీ రిజిస్టర్ కోసం స్ట్రాంగ్ రూమ్ అంటే మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ పాలిటెక్నిక్ కడప, రిమ్స్ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేయడం.పోలింగ్ స్టేషన్‌కు వచ్చేటప్పుడు ఓటర్లు కింది వాటిలో ఏదైనా గుర్తింపు రుజువును తీసుకెళ్లవచ్చు1.ఓటర్ కార్డు2. పాస్ పోర్టు3. డ్రైవింగ్ లైసెన్స్4. ఆధార్ కార్డ్5. పాన్ కార్డ్6. ఫోటోతో బ్యాంకు పాస్‌బుక్7. సేవా గుర్తింపు కార్డు8. ఎం జి ఎన్ ఆర్ ఈ ఏ జాబ్ కార్డ్9. స్మార్ట్ ఐడి కార్డ్10. పిడబ్ల్యుడి ఐడి కార్డ్11. హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్12. ఎంపీ/ ఎమ్మెల్యే/ ఎమ్మెల్సీ ఐడి కార్డ్‌కొనసాగుతున్న ప్రచారం ప్రభావం లేకుండా ఓటర్లు తమ ఎంపికలను ప్రతిబింబించేలా 48 గంటల నిశ్శబ్ద కాలం రూపొందించబడింది. ఇది న్యాయమైన మరియు నిష్పాక్షికమైన ఎన్నికలను నిర్ధారిస్తుందిప్రక్రియ." సైలెన్స్ పీరియడ్ 11.05.2024 సాయంత్రం 6.00 నుండి 14 మే 2024 ఉదయం వరకు ప్రారంభమవుతుంది.ఈ కాలంలో బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారాలకు అనుమతి లేదు. టీవీ, రేడియో మరియు ప్రింట్‌లోని అన్ని రాజకీయ కంటెంట్ కూడా నిషేధించబడింది.ఉల్లంఘనల కోసం మా బృందాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను జాగ్రత్తగా పర్యవేక్షిస్తాయిలాడ్జీలు, కళ్యాణ మండపాలు, అతిథి గృహాలు, కమ్యూనిటీ హాళ్లు మరియు ఇలాంటి వేదికల వెరిఫికేషన్ గత 48 గంటల వ్యవధిలో ఓటర్లు కాని వ్యక్తులు హాజరుకాకుండా చూసుకోవాలి.పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఎన్నికల ప్రచారం నిషేధించబడింది.పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల వ్యవధిలో లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదు.రాజకీయ కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు, ఊరేగింపు కార్యకర్తలు మరియు ఓటర్లు కాని నియోజకవర్గం వెలుపల నుండి తీసుకువచ్చిన ఇతర ప్రచార కార్యకర్తలు తప్పనిసరిగా వెళ్లిపోవాలి.ఽసి ఆర్ పి సి సెక్షన్ 144 కింద పరిమితులు..లి సి ఆర్ పి సి యొక్క సెక్షన్ 144 ఒక ప్రాంతంలో ఐదుగురి కంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశాన్ని లేదా కదలికను నియంత్రిస్తుంది. (అయితే, గందరగోళాన్ని నివారించడానికి ఆదేశాలలో పేర్కొన్న విధంగా, ఈ 48-గంటల వ్యవధిలో ఇంటింటికి ప్రచారం కోసం ఇంటింటి సందర్శనలు అనుమతించబడతాయి."లి "సెక్షన్ 144 కింద సాధారణంగా చట్టవిరుద్ధమైన సమావేశాలను నిషేధించడానికి మరియు పోలింగ్‌కు ముందు చివరి 48 గంటలలో బహిరంగ సమావేశాలను నిషేధించడానికి ఆదేశాలు జారీ చేయబడతాయి."ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఎవరికైనా తెలిస్తే, వాటిని వెంటనే నివేదించాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. మేము వేగంగా మరియు దృఢంగా వ్యవహరిస్తాము మరియు దోషులుగా తేలిన వారు కఠినమైన పరిణామాలను ఎదుర్కొంటారు.అర్హులైన ఓటర్లందరినీ బయటకు వచ్చి మే 13న ఓటు వేయమని ప్రోత్సహిస్తున్నాను. మన ప్రజాస్వామ్య భవిష్యత్తును రూపొందించడంలో మీ భాగస్వామ్యం చాలా కీలకం.. అనే విషయాన్ని తెలియజేస్తున్నాంవెబ్ పోర్టల్ :( నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్ జి ఎస్ పి ) (కాల్ సెంటర్ నంబర్: 08562-315672 ఓటర్ హెల్ప్‌లైన్ (టోల్‌ఫ్రీ): 1950ఇమెయిల్ : సోషల్ మీడియా: 2024. =61556372251765

**సోషల్ మీడియా:** Twitter:
https://twitter.com/DEOKadapaGE2024

**Facebook :**
https://www.facebook.com/profile.php?id=61556372251765

**Instagram :**
https://www.instagram.com/deokadapa

## సార్వత్రిక ఎన్నికల సందర్భంగా.. ఈ నెల 13న స్థానిక సెలవు

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు




కడప, మే 11 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్బంగా.. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 13న జిల్లా వ్యాప్తంగా స్థానిక సెలవు మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. పోలింగ్ నిర్వహణ తేదీ 13-05-2024 (సోమవారం) జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, స్థానిక సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు లోకల్ హాలిడేగా ప్రకటించడమైనదని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే అన్ని పబ్లిక్, ప్రయివేటు, ఫర్మ్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్థలు, బ్యాంకులకు కూడా స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాలను సంబంధిత అధికారులు తూచా తప్పక అమలయ్యేలా చర్యలు చేపట్టి.. ఓటింగ్ ప్రక్రియను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కడపలో భారీ ఉక్కుపరిశ్రమ "సెల్" ఆధ్వర్యంలో నిర్మించాలి

### -రాహుల్, షర్మిల బహిరంగసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.



కడప, చిన్న చౌక్ , మే -11-(తరణం విలేఖరి )- మే 11వ తేదీ శనివారం ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు, కడప స్థానిక బిల్డప్ సర్కిల్, పుత్తాగ్రౌండ్లో, కడప పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.ఎస్.షర్మిల రెడ్డి గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జాతీయనాయకుడు రాహుల్ గాంధీ "బహిరంగ సభ"లో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడపజిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేటి "ఇండియా వేదిక" ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీనేత రాహుల్ గాంధీ, కడప పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.యస్.షర్మిల రెడ్డి గెలుపును కాక్షిస్తూ కడప నడివాడ్డులో ఏర్పాటుచేసిన "బహిరంగ సభ" విజయవంతం కావాలని, ఈ బహిరంగ సభకు కడపజిల్లా నలుమూలలనుండి వచ్చిన ప్రజలకు సిపిఎం కడపజిల్లా కమిటీ తరపున అభినందనలు తెలియజేశారు. కడప పార్లమెంటు సభ్యురాలుగా వై.ఎస్.షర్మిలమ్మ అర్హతను కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని, సిపిఎం పార్టీ సమర్థిస్తోందని, ఈ నిర్ణయాన్ని ఎవరు ప్రశ్నించలేరని, కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అర్హురాలుగా గుర్తించి వై.ఎస్.షర్మిలమ్మను పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలుగా, కడప పార్లమెంటు సభ్యురాలుగా ప్రకటించిందని, ఇది కడపజిల్లా ప్రజలకు ఉపయోగకరమైన నిర్ణయమేనన్నారు. కడపజిల్లాకు కాంగ్రెస్ పార్టీ అఖిలభారత చీఫ్ రాహుల్ గాంధీ రావడం ఇక్కడి జిల్లా ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయడానికి అవకాశంగా సిపిఎం భావిస్తుందని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు, కడపలో భారీ ఉక్కు పరిశ్రమ కేంద్ర ప్రభుత్వ "సేల్" ఆధ్వర్యంలో నిర్మాణానికి "ఇండియా వేదిక" కేంద్రలో అధికారంలోకి రాగానే కృషిచేయాలని, కడపజిల్లా ప్రజల పక్షాన సిపిఎం, కాంగ్రెస్ పార్టీని కోరుతోందని తెలిపారు. రాయలసీమ ప్రాంతం దేశంలోనే తీవ్రమైన కరువు పీడిత ప్రాంతమని, ఇక్కడి ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలకున్న ఏకైక అవకాశం కృష్ణ, తుంగభద్ర నదుల నీటి సౌకర్యం ఒక్కటే ఉందన్నారు. ఈ నదుల నీటి వనరులు స్థిరీకరించి ఈ ప్రాంత పొలాలకు మళ్లించాలని కోరారు. తెలుగుగంగలో అంతర్భాగమైన బ్రహ్మసాగర్ రిజర్వాయర్ పూర్తిచేసి నాలుగు దశాబ్దాలు గడిచిపోయిన, ఇప్పటికీ పంటకాలువలు, పిల్ల కాలువలు పూర్తి కాలేదని, ప్రధాన ఆనకట్ట నెర్రలు చీలుతోందని, కాంక్రీట్ కట్ట నిర్మాణానికి నిధులు విడుదల చేయడం లేదని గుర్తు చేశారు. గాలేరు నగరి అంతర్భాగమైన రిజర్వాయర్లు పూర్తికి నిధులు కేటాయించాలని, కే.సీ.కెనాల్ చివర ఆయికట్టు వరకు సాగునీరు అందించేందుకు కాలువల ఆధునీకరణలు పూర్తి చేసేందుకు నిధులు అవసరమన్నారు. రాజోలు శంకుస్థాపనకే పరిమితమైందని గుర్తు చేశారు. వెలుగొండ కింద బద్వేలు ప్రాంతంలోని కలసపాడు, కాశీనాయన, పోరుమామిళ్ల ప్రాంతానికి నీరు అందించాలన్నారు. కడప జిల్లాలో మూతపడిన చెన్నూరు షుగర్ పరిశ్రమను తెరిపించాలని, పొద్దుటూరు, పోరుమామిళ్లలో ప్రభుత్వ పాల కేంద్రాల పునర్మానం చేయాలని, కడప-బెంగళూరు రైల్వే లైన్ నిధుల కొరతతో అసంపూర్తిగా ఉందని పూర్తి చేయాలని కోరారు.కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియా, కడప ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధికి కృషి చేయాలని యువతకు ఉపాధి కల్పించాలన్నారు, కడప నగరానికి శాశ్వత మంచినీటి సౌకర్యం సోమశిల బ్యాక్ వాటర్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయడం ద్వారా కల్పించాలని కోరారు. కడప జిల్లాలో కలెక్టర్ల ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ స్థలాలను, ప్రైవేటు వ్యక్తుల అనుభవంలో ఉన్న పేదల భూములను, కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు స్థానిక మండల స్థాయిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అరాచకాలు సృష్టిస్తున్నారని పత్రికల్లో వస్తున్న వార్తలు చూసి జిల్లాలోని ప్రజలు దబ్బేలెత్తుతున్నారన్నారు ఈ భూకబ్జా కోర్లపై ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కడపజిల్లా మతసామరస్యానికి మొదటినుంచి చిహ్నంగా ఖ్యాతి గడించిందన్నారు. మతోన్మాద బిజెపి తో ప్రత్యక్షంగా టిడిపి, జనసేన, పరోక్షంగా వైసిపి అంట కాగాయని, ఈ పార్టీలకు ఎవరికి ఓటు వేసినా, రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి ఓటు వేసినట్లేనని వారందరినీ ఓడించి, కాంగ్రెస్, వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

# సార్వత్రిక ఎన్నికల సందర్భంగా.. ఈ నెల 13న స్థానిక సెలవు....

### -అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థలు అమలు చేయాలి....
### ...జిల్లా ఎన్నికల అధికారి ఎం . అభిషిక్త్ కిశోర్

రాయచోటి , మే 11 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా.... భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 13న జిల్లా వ్యాప్తంగా స్థానిక సెలవు మంజూరు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, ఎం . అభిషిక్త్ కిశోర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు... పోలింగ్ నిర్వహణ తేదీ 13-05-2024 (సోమవారం) జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, స్థానిక సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు, ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకులకు స్థానిక శెలవు దినంగా ప్రకటించడమైనదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ విషయాలను సంబంధిత అధికారులు తూ.చ. తప్పక అమలయ్యేలా చర్యలు చేపట్టి.. ఓటింగ్ ప్రక్రియను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని, జిల్లా ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.